# అభ్యర్థులకు వృత్తి శిక్షణ

ఒంగోలు సంతపేట: ఇటీవల టోల్ ప్లాజాకు ఎంపికైన అభ్యర్థులకు ఒంగోలులోని జిల్లా వెలుగు శిక్షణ కేంద్రంలో శిక్షణ ప్రారంభించారు. మంగళవారం ఈ శిక్షణా కార్యక్రమంలో పి పెల్స్ ట్రీ వెంచర్స్ ప్రైవేట్ లిమిటెడ్ హైదరాబాదుకు చెందిన శిక్షకుడు కె.సంపత్ ఎంపికైన అభ్యర్థులకు శిక్షణ ఇచ్చారు. టోల్ ప్లాజా కింద ఎంపికైన 105 మందికి 10రోజుల పాటు శిక్షణ ఇవ్వటం జరుగుతుందన్నారు. టోల్ ప్లాజాలో వాహనాలు గుర్తింపు, ప్రభుత్వ తనిఖీలు, అనుమానాస్పద వాహనాల గుర్తింపు, ప్రభుత్వ చట్టాలపై అవగాహన కల్పించారు. ఏలాంటి సమస్యలు, ముప్పులు రాకుండా చూడటమే లక్ష్యమని చెప్పారు. శిక్షణ కార్యక్రమంలో హెచ్ఆర్ ఎగ్జిక్యూటివ్ జి.శ్రీధర్, ప్రకాశం, నెల్లూరు జిల్లాల టోల్ ప్లాజా అభ్యర్థులు ఉన్నారు.



శిక్షణ ఇస్తున్న సంపత్, ఎంపికైన అభ్యర్థులు

Covered in 'EENADU' News Paper
D.O.P : 9th Feb, 2011